# కొత్తపద్ధతి

## అందే గోపాల కృష్ణం




హీరోయిన్ పెదరాపడి కాలోయ మావగారితో తన్ను బు తినేంత పనిచేసి ఎలాగో ఆమె పరిచయం సంపాదించుకున్నాడు ఒక హీరో.

కార్లరిపేరింగ్‌కంపెనీ పెట్టి హీరోయిన్ స్నేహం పొందాడు మరో హీరో.

ఇలాగే ఎన్నో రకాలైన అమ్మాయిలూ, అబ్బాయిలూ ఒకళ్ళతో ఒకళ్ళు 'ఫ్రెండ్‌షిప్' చేసుకున్నారు. అయితే....

ఆనంద్ అనేదేమిటంటే, వాళ్ళందరికీ డైరెక్టర్ అనేవాడొకడున్నాడు కాబట్టి, వాళ్ళ స్నేహం పరిపక్వం చెంది, ప్రేమదాకా వచ్చే పరిస్థితులు కల్పించి చివరికి హీరో చేత హీరోయిన్‌కి ముడి వెయ్యించేస్తాడూ, మరి.. తన పరిస్థితి? తన ప్రేమ విషయంలో అటువంటి డైరెక్టరు లాంటివాడు లేడేమో అన్నబాధకల్గింది ఆనంద్‌కి. దాంతో ఆలోచించటం ప్రారంభించాడు...ఇంకా ఆలోచిస్తు



ఖాన్ సలహా విని కొత్తపద్ధతి ప్రకారం గుమ్మంలో అడుగు పెట్టాడు ఆనంద్. అది బెడిసికొట్టింది. అరడజనుమంది అమ్మాయిలూ ఇష్టంవచ్చినట్లు వాగేశారు.

అందుకే 'ఏంరా ఆనంద్...చూడు...ఆ అమ్మాయెంత బావుందో...' అని ఖాన్ అంటే 'చచ్చినా చూడను...అమ్మాయిలవైపు చూడటం మానేసి రెండునెలలైందిగా' అని చెంపలు వేసుకున్నాడు ఆనంద్.

అయినా 'నీకంతగా ఆ స్వరాజ్యలక్ష్మినే పెళ్ళాడా లనుకుంటే నే నున్నానుగా...మీ నాన్నకు రికమెండ్ చేయటానికి. ఊరుకో' అంటాడు ఖాన్. ఎలా నమ్మర ?

న్నాడు....! ఎం దుకం టా రే మో, ఆనంద్ అనే ఓ అయిదడుగుల ఎనిమి దంగుళాల అబ్బాయికి, ఓ అయిదడుగుల నాలుగంగుళాల రెం డు జడల అమ్మాయిమీద మనస్సైంది

అంతే ! మూడు రోజులు ఏకధాటిగా భోజనం మానేసి, జుట్టు రేపేసుకుని సిగరెట్లు కాల్చేశాడు!! 'ఏ సినిమాలో ఐడియా అనుసరించి ఆ అమ్మాయితో ఫ్రెండ్‌షిప్' చేద్దామా అనే ఆలోచనలో పడ్డాడు.

'ప్చ్! ఏ ఐడియా కూడా బాగాలేదు... సినిమాలో గనుక ఏ అమ్మాయి వెనకన్నైనా పడితే ఆ అమ్మాయి అంటే హీరోయిన్, 'ఓహో, మన వెనకాల పడినవాడు ఫలానాగదా, మనం సినిమాలో చిక్ చేస్తున్నాంగదా, వాణ్ని లవ్ చెయ్యాలని డైరెక్టర్ చెప్పాడు గదా'....అనుకుని ముందు కోపం నటించి, తర్వాత లవ్ చేసేస్తుంది. కానీ....మరి మన రాజమండ్రీస్పైడు అమ్మాయిలో....? సినిమాలో లాగా అలా వెనకాల పడితే, "ఛీ....సిగ్గు లేదూ...?" అని, 'ఫో' కొడ్తారు. ఇంక మరి మనమేం చెయ్యాలి చెప్పండి?

అందుకని ఆనంద్ తన మిత్రబృందాన్నంత టినీ సమావేశపరిచాడు దానవాయిపేట గాంధీ సర్కిల్లో.

మిత్రబృందంలో ఏకధాటిగా ఆదివారం ప్రొద్దుటి రేడియోలా మాట్లాడే వాళ్ళల్లో మొదటి స్థానం వహించేటందుకు సరిగ్గా సరిపోయేవాడు ఖాన్. పేరుకి సాయిబ్బేగాని ఉర్దూ అంటే అర్థం తెలియని వట్టి అమాయకుడు.

రెండోవాడంటారా ...పేరు నరసింహం. 'సింహం' అంటా రందరూ.

మూడవవాడు శర్మ. పొడుగు ఆరడుగుల చిల్లరుంటుందేమో! స్వంతవూరు బాదంపూడి. అందుకని ఆయన బిరుదు 'మేడిన్ బాదంపూడి.' అవసర మొస్తే తప్ప అతిగా మాటాడడు.

ఇక చిట్టచివరివాడు ప్రభాకరం. అమ్మాయిల ఎడ్రసులూ, ఇళ్ళ పాత, క్రొత్త నెంబర్లూ ఒకటో ఎక్కం మాదిరి గడగడా అప్పజెప్పేవాళ్ళల్లో మొట్ట మొదటివాడు. అసలే తెలుగు మెయిన్ కుర్రాడేమో, అమ్మాయిల్ని చూసేసరికి ఆశుకవిత్వం మొదలెడ్తాడు సాధారణంగా!

ఆనంద్ వ్యక్తిగత కుటుంబ విషయాలంటారా. వాళ్ళమ్మకీ, నాన్నకీ మొదటి కొడుకూ చివరి కొడుకూ కూడా ఆనందే! ఆర్థిక పరిస్థితి అంటారా— ఓ పాతిక మందికిస్సైగా అమ్మాయిలచేత సరిక్రొత్త రూపాయి నోట్లమీద సంతకాలు పెట్టించి ఆట్టే పెట్టగల తాహతుంది. అందుకే మిత్రబృంద మంతా ఆనంద్ మాటకు ఎదురు చెప్పరంటానికి ఇవే కారణాలు అనుకుంటం పొరబాటుగాదు.

'ఏంరా ఆనందూ....అలా నీరసించిపోయావే...' మొదలుపెట్టేడు ఖాన్.

'ఏముందీ కవబడ్డ ప్రతి రెండుజళ్ళమ్మాయీ వీడి ఫేవరెట్టే అయె! ఇంతకీ ఇప్పుడెవరిమీదికి పోయిందిరా దృష్టి ?' అడిగాడు సింహం.

'ఊఁ....చెప్పరా...మళ్ళీ పెద్ద మొహమాటం!....' సాగదీస్తూ అన్నాడు ప్రభాకరం.

'అదేరా....లక్ష్మి' అన్నేడు ఆనంద్.

'ఏ లక్ష్మిరా....పుట్టి లక్ష్మి?' అడిగేడు ఖాన్.

'కాదురా....ఆ....రాజ్యలక్ష్మి'....

'అంతేనా ఇంకా ఏమైనా ఉందా పేరుకి ముందు?' ఆత్రుతగా అడిగాడు సింహం.

'ఇం కాస్తుందిరా....'

'ఏంటదీ....ఊఁ, చెప్పరా....!' తొందర చేశాడు సింహం.

'ఒక్కక్షరం మాత్రమే...స్వ!' ఆనంద్ అనే సరికి ఉలిక్కిపడ్డాడు సింహం.

'చంపేశావ్‌రా వెధవా...ఇన్నాళ్ళూ ఖాన్‌గాడికి ఆ అమ్మాయి గురించే చెప్తున్నారా...నీ దృష్టి ఆ అమ్మాయిపైకే వెళ్ళిందా...చచ్చేం! ఇక నీకు నేను రైవల్ అవ్వటం నాకే ముప్పు! సరే....ఏంచేస్తాం.... లైన్‌క్లియర్ చేసేస్తాలే నీకు' హతాశుడైనవాడిలా అన్నాడు సింహం నిస్పృహతో.

'ఊఁ సరేలే...అదలావుంచి అసలు విషయాని కొద్దాం...హలో యంగ్ ఫ్రెండ్స్! మనందరి పతి

స్థితి ఇప్పుడోకలాగుంది....అందరం కూడా మన మన ఫేవరెట్స్‌తో పరిచయం సంపాదించుకునే ప్రయత్నంలో ఉన్నాం....అందుకు మనకు అవకాశాలు ఎక్కడా కల్గటంలేదు....కనుక మనమీ విషయంపై బాగా ఆలోచించి, అసలు అమ్మాయిలపట్ల మనం ఎలా ప్రవర్తించాలి?....మనం వాళ్ళచేత ఎలా ఆకర్షింపబడాలి?....అన్న సమస్యలమీద మన మన అభిప్రాయాల్ని వెలిబుచ్చుదాం....వా టిలో అన్నిటికంటె మంచి అభిప్రాయాన్ని అనుసరించటం ద్వారా మన మన అదృష్టాల్ని తెలుసుకుందాం....ఏమంటారు?' అన్నాడు ఖాన్ అచ్చ తెలుగు ఉపన్యాస ధోరణిలో.

'మనం అమ్మాయిల 'ఫేవరిటిజమ్' పొందాలంటే మొట్టమొదట వాళ్ళని ఏడిపించటం మానేయాలి. మరి పూర్తిగా మానేశామంటే, వాళ్ళకి మనమంటే ఎవరో అసలు తెలియకపోవచ్చు.... అందుకని తమాషాగా మన పరువు పోకుండా, సభ్యతకి విరుద్ధం కాకుండా వాళ్ళకి నవ్వొచ్చేట్టు మాట్లాడాలి....ఉదాహరణకి చూడండి! మొన్నోసారి మనసింహంగాడు పేడకుప్పమీది అమ్మాయిలముందు బాగ "స్లైడ"య్యిపోయేడు...." అన్నాడు ఖాన్.

'ఏవిట్రోయ్ ఆ స్లైడవ్వటం?' కొంచెం ఉత్సాహంగా అడిగాడు ప్రభాకరం.

'చూడు ఓ పాటుంది. జ్ఞాపకముందా? ఆ వరుసలోనే మన సింహం అమ్మాయిల వెనకాల నడుస్తూ, పాడేవరికి ఆ చుట్టుప్రక్కలున్న డజను మందమ్మాయిలూ....అబ్బబ్బ అమాంతం వెనక్కి తిరిగేసి....విరగబడి పొట్టచెక్కలయ్యేట్టు నవ్వేరనుకో....'

'బాగుంది....కానీ, అసలు సంగతేమిటో చెప్పు!' అన్నాడు' సింహం తను "స్లైడ"వ్వటం గురించి జనం చెప్పుకుంటుంటే ఇంకా "స్లైడ"య్యిపోతూ.

'ఆ తర్వాత,ఈ పనులు అంటే రోడ్లు కాయటం జడలు లాగటం, వెనకాల్నుంచి లాళ్ళు బొర్లించటం పేర్లు పెట్టి పిలవటం మానేయాలన్నమాట.

'ఒరేయొరేయ్....అలమందలు ఇళ్ళకొచ్చే వేళ, అమ్మాయిలు కాలాలెక్కే వేళ, అబ్బాయిలు రోడ్లు కాసేవేళా ఒక్కటే నవ్వారు....అందుకని మరి రోడ్లు కాయటం మానేస్తే ఎలారా?....' అని అడిగాడు సింహం.

'అయితే నువ్వో పని చెయ్! మాతోంచి విడిపోయి ఒక్కడివే రోడ్లూ, గేదెలూ కాసుకో...వెధవా.. లేకపోతే చెప్పేదేదో వినక మధ్యలో ఏమిట్రా నీ బొస్యం?....ఏం, పేర్లు అవీ పెట్టకూడదన్నాను గదూ....అలా అని పూర్తిగా మానేయనూ కూడదు. ఏ సినిమాతార పేరో తగిలించనూ కూడదు. అయితే ఏం చెయ్యాలి అంటారు, ఓపలానా 'సూర్యాకాంతం' అనే అమ్మాయి ఉందనుకోండి, ఆ అమ్మాయి మంచి ఎర్రగా, బుర్రగా అందంగా ఉంటుందనుకోండి, అప్పుడా అమ్మాయిపేరుని కొంచెం లేటెస్ట్ మోడల్‌లో మార్చేయాలి. ఎలాగంటే 'సూర్యాకాంతం'లో మొదటి మూడక్షరాలు కలిపేట్టు 'సురేఖ' అని ఆ అమ్మాయిని పిలిచేమంటే.... ...పావుగంట జస్పైపోయి, ఇంటికెళ్ళిగూడా ఓ అరగంటదాకా మనల్నే తల్చుకుంటుంది...' ఖాన్ ఆపే

# కొత్త పద్ధతి

సరికి శర్మ అందుకున్నాడు. 'ఫైన్, వెరీ ఫైన్.... కాని, గురూ! మరి పూర్తిగా పాపాయమ్మా, సుబ్బాయమ్మా అని పేర్లుంటేనో...?'

'ప్చ్! దానికి మనమేం చేస్తాం....ఏదో మన ప్రభాకరంగాడికి 'సుబ్బాయమ్మ' అనే అమ్మాయంటే ఇష్టమయితే!''

ఇంకా ఏదో అంటున్న ఖాన్‌ని ఆపుతూ ప్రభాకరం, 'పోస్లేరా....దైవసహాయం, ఓద్దైవాశీర్వాదం, లాంటి పేర్లకంటె సుబ్బాయమ్మ పేరు వెయ్యిరెట్లు బెస్టుగ్గా వుంది!...'అన్నాడు పూర్వం ఖాన్ ఓ క్రిస్టియన్ అమ్మాయి వెనకాల పడటం దృష్టిలో పెట్టుకొని.

'ప్చ్. ఏమిటిరా మనలో మనం ఇలా ఒకళ్ళగుట్టు ఒకళ్ళు బయట పెట్టుకోవటంతప్ప అసలు ప్రయో

> "ఏమోయ్ పోస్టుమన్, ఈ వీధిలో రాజగోపాల్ అనే ఆయనకు ఏమైనా మని ఆర్డరు వచ్చిందా?"
>
> "ఆఁ-వచ్చిందండి. 50 రూపాయలు. మీరేనా ఆ రాజగోపాల్?"
>
> "అబ్బే.మాపక్కింటాయనలే. ఆయన నాకు బాకీ ఉన్నాడు. నీవెనకాలేవచ్చి వసూలుచేసుకుందామని అడిగాను."
>
> —డి. కోటేశ్వరం (కలకత్తా)

జనమేమీ కన్పడటం లేదు....' మళ్ళీ ఆలోచిస్తూనే అన్నాడు ఆనంద్.

'అయితే ఇదిగోరా....వినండి....మనమెవర్నయినా ఓ అందమైన అమ్మాయిని ప్రేమించామనుకోండి. ఆ అమ్మాయితో మాట్లాడదామనుకుంటున్నామనుకోండి, అప్పుడు త్రాగి కే భోజనం, చదువూ మానేసి సిగరెట్లు కాలుస్తూ కూర్చోకూడదు. అలాగని అమ్మాయింటి చుట్టూ పదేపదే తిరగనూ కూడదు. అయితే ఏం చెయ్యాలి అంటారు, ఆ అమ్మాయింటికి వెళ్ళిపోవాలి!...వేరుగా లోపలికెళ్ళిపోవాలి సుమా'....

కొంచెం ఆపిన ఖాన్‌ని పూర్తిగా ఆపుచేసి, 'అమ్మ బాబోయ్! మనకి అవబోయే మావగారు కాణాకర్ర తిప్పుతూ వస్తేరా....' అనుమానం వెలిబుచ్చాడు ప్రభాకరుడు.

'నువ్వూరుకోరా! వాడేదో చెప్తుంది వినక మధ్యలో అలా 'బ్రేకు'వేస్తావేమిటిరా....' అన్నాడు సింహం.

'ఔన్నా....పూర్తిగా చెప్పిందంతా విని నీడవుట్స్ అడుగు....ఏం....' అని మళ్ళీ ప్రారంభించేడు ఖాన్.

'సరే, అమ్మాయి యింటిలోపలి కెళ్ళేమండీ! ఇప్పుడు మనం వెళ్ళిన సమయాన్నిబట్టి నడుచుకోవాలి. అవేమిటంటారేమో 'కేస్' ఒకటి వెళ్ళగానే ఆ అమ్మాయి యింటి గేటుకిగాని 'కుక్క ఉన్నది జాగ్రత్త' అన్న బోర్డు ఉందో లేదో చూచుకోవాలి. కొంపదీసి కుక్క ఉండి కూడా బోర్డు లేకపోతే....తీరా లోపలి కెళ్ళేమంటే నాన రభసా జరుగుతుంది. ఆ సంగతి తెల్సుకదూ....సరే, ఇక 'కేస్' రెండు: వెళ్ళగానే ఆ అమ్మాయి నాన్నగారుగాని బయటకు వచ్చేరనుకోండి. గబగబా వెనక్కొచ్చేయనూ కూడదు, గడగడా వణికిపోనూ కూడదు....ధైర్యంగా మంచుని, 'ఏమండీ, ఇక్కడ (ఫలానా) రామారావుగారి ఇల్లెక్కడండీ?' అనడిగేయాలి. ఆయన "పాపం, కుర్రాడు! వూరికి క్రొత్తగామోను!" అనుకుని కొంచెం ఆలోచించి, "అబ్బే! ఇక్కడటువంటి వారెవరూ లేరనుకుంటానబ్బాయ్!" అంటారు. పాపం ఆయనకేం తెలుసును అసలు సంగతి! అప్పుడు "పోన్లెండి" అనేసి అమాయకంగా అటూ యిటూ చూస్తూ అక్కడినుంచి వచ్చేయాలి. ఇక కేస్—త్రీ: వెళ్ళగానే అమ్మాయి అమ్మగారే వచ్చేరనుకోండి. అప్పుడు "ఏమండీ ..ఫలానా పాపారావుగారిల్లు ఇదే కదాండీ?" అనడగాలి. ఆవిడ "కాదు నాయనా, ఆప్రైకిపోయి నాకబు చెయ్" అంటుందా, వెత్తిన రుమాలేసుకుని వచ్చేయాలి. ఇప్పుడు నాలుగవది చాలా ఇంపార్టెంటు, అదేమిటంటే, ఒకవేళ మనం ఇంటిదగ్గరబయలుదేరినప్పటి శకునం చెడ్డదై, ఆ మ్మాయింటికెళ్ళగానే వాళ్ళింట్లో వప్పురుబ్బే భీమన్నే బయటికొచ్చాడనుకోండి, వెంటనే కాలికి బుద్ధిచెప్పి ఓవారం రోజులదాకా ఆ ఇంటి చుట్టుప్రక్కలకి వెళ్ళటం మానేయాలి....లేదా చాలా ప్రమాదం.'

'ఒరేయ్...ఇంతకీ వెళ్ళగానే అదృష్టంకొద్దీ అమ్మాయేగాని వస్తేరా....' ఇందాకటి ఖాన్ మాటకి నవ్విన నవ్వును ఆపుచేసుకుంటూ అడిగాడు ఆనంద్.

"వాహ్! ఇంకేం, అలాగయితే ఆ అమ్మాయి నిన్ను 'అవ్వా'డేసిందన్నమాటే...జాగ్రత్తగా నాల్గయిదు పళ్ళకంటె ఎక్కువ కన్పడనీయకుండా ఓచిరునవ్వు నవ్వి, 'ఏమండీ....మీ ఇంగ్లీషు నాన్‌డిటైల్డ్ పుస్తకం ఓసారిస్తారూ....' అని ఇంగ్లీషులో అడిగేయాలి. పుస్తకంగాని ఇచ్చిందా, ఇక వాడి రొట్టె నేతిలో పడిందన్నమాటే.'

"ఒరేయ్ నాకో చిన్న అనుమానం వచ్చిందిరా, ఎన్ని కబుర్లు చెప్పినా తీరా అమ్మాయిల ఇళ్ళ దగ్గర కెళ్ళేసరికి కాళ్ళు వణికిపోయి, గుండె ఆగిపోయేటంత పని జరుగుతుంది....తప్పదు....అందుకని, ఇంటికెళ్ళేకంటే ముందు అసలా అమ్మాయి దృష్టిలో మన మెటువంటివాళ్ళం, మన మసలు ఇంటికి వెళితే మాట్లాడుతుందా, అసలు మనల్ని ఓ చూపైనా చూస్తుందా లేదా అన్న సంగతి తెల్సుకోవటం అవసరం....' సందేహాన్ని వెలిబుచ్చుతూ అడిగాడు ప్రభాకరుడు.

'అయితే నువ్వేపని చెయ్యరా....నీ అరనై ఒకటవ సంవత్సరం మొదలు సైకిల్‌లేదూ, ఏఅరవై వకటి అంటావేమో(వద్దెనిమిదివందల అరవై వకటి) దానికో స్పెషల్ మోడల్ 'బెల్' వెయ్యించు, ఆ ఇంటివేపు వెళ్ళినప్పుడల్లా దాన్ని వాయించు...ఆ 'బెల్' విన్న ప్పుడల్లా ఒకవేళ ఆ అమ్మాయిగాని లోపల్నుంచి బయటకువస్తుందనుకో... ఇంకేం...నువ్వంటే ఇష్ట మేనన్నమాట.....ఖర్మంజాలక బయటఉండేదల్లా తలుపులు తపేమనివేసి లోపలికిపోయిందనుకో.... అంటే అర్థం?'

'ఛీకొట్టిందన్నమాట!' తకీమని పూర్తిచేశాడు సింహం.

'సరే అన్నీ బాగానే వున్నాయ్ మరి..ఎప్పటినుంచీ ప్రారంభించటం?' అడిగాడు ఆనంద్.

'తంగారేమిట్రా...నేను మాత్రం మీకు సలహా లిచ్చానుగాని, చచ్చినా ఆ అమ్మాయి ఇంటికి వెళ్ళన్రా....'' ఖాన్ అన్నాడు.

''నేనూ అంతేరోయ్—మనవన్నీ చెప్పే రకాలే.... తీరా చెయ్యమంటే. అబ్బే'' తన అధైర్యాన్ని కూడా వ్యక్తపరిచాడు సింహం.

'నిజమేరా...మనకి ఆపాటిధైర్యం లేదు. అందుకని మనమెవ్వరం వెళ్ళద్దు గాని ఆనంద్‌ని ఆ అమ్మాయ్ ఇంటికి పంపుదాం... ఓ ఒకవేళ 'సక్సెస్' అయితే తర్వాత మనం తంటాలు పడదాం..ఏం? ప్రభాకరం సూచించాడు..

'ఏంరా ఆనంద్, ఏమంటావ్?' అడిగాడు శర్మ. 'వాడు అంటానికేముంది?....రెడీ అంటాడు' అన్నాడు సింహం.

'అయినా కొంచెం భయం వేస్తుందిరా'...నసి గాడు ఆనంద్.

''ఛాఛా . ఆడపిల్ల యింటికి వెళ్ళటానికే భయ పడేవాడివి, రేప్పొద్దుట అత్తారింటికెలా వెడతా వురా?... ఏమైనాసరే....నువ్వు వెళ్ళితీరాల్సిందే.... లేదా ఇంక ఈ ప్రేమా గీమా కట్టిపెట్టేయ్యాలి... ఏదో ఒకటి తేల్చేసుకో! ఏమంటావ్?' ఆనంద్‌ని ఉత్సాహపరుస్తూ అన్నాడు ఖాన్.

''ప్! కానీ....'

'అబ్బెబ్బే... ఇంకవేమీ కుదరవ్, చెప్పు, ఎప్పు డెళ్తానంటావ్? మన శర్మగాడిచేత ముహూర్తం పెట్టిస్తా....' శర్మవైపు చూస్తూ అన్నాడు ఖాన్.

'అదిరా, ఎల్లుండి ఆదివారంకదూ....సరిగ్గా ఎల్లుండి సాయంత్రం అయిదుగంటల మూడు నిమిషాల ఏడు సెకన్లకి ఆనందు, ఆ అమ్మాయి గృహప్రవేశం చెయ్యాలి. ..అంతే!' అన్నాడు శర్మ పెద్ద జ్యోతిష్కుడిలా.

'రైట్, అంతేరా.... ఇంక దీనికేం వెనుకంజ వెయ్యకూడదు ...ఎల్లుండితో ఏదో ఒకటి తేలి పోవాలి....ఇక సరేనా...ఇక లేవండి...ఇళ్ళకి పోదాం..' అంటూ లేచాడు ఖాన్.

టాటా లు చెప్పుకొని తమ తమ ఇళ్ళవైపు బయల్దేరారు మిత్రబృందంలోని మిత్రులు.

*　　*　　*

ఆదివారంనాడు .... అనుకున్న ప్రకారం సాయంత్రం నాలుగున్నరకల్లా మిత్ర బృందమంతా గాంధీపార్కు దగ్గర కలుసుకుని 'ప్రకాశ్ నగర్' వైపు బయల్దేరింది...

'ఒరేయ్ ఆనందూ... ఇంటి దగ్గర బయల్దేరి నప్పుడెవరెదురొచ్చారా?' అడిగాడు శర్మ.

'ఆ ఏం జ్ఞాపకం లేవురా..రాత్రంతా భయం భయంగా గడిచిపోయింది.....ఈ సంగతి జ్ఞాపకం వచ్చేసరికి ...'

''పోనీ....నే చెప్పినట్లు ఆంజనేయస్వామిని తల్చుకోలేకపోయావా....' అన్నాడు ఖాన్.

ఇలా అనేక రకాలుగా మాట్లాడుకుంటూ 'స్వరాజ్యలక్ష్మి' వాళ్ళ ఇంటిదగ్గర ఆగారు...ఆనం ద్‌ని గృహప్రవేశం చేయించటానికి.

'ఒరేయ్ ఆనందూ ..ఇంకేమీ భయపడకురా.... వెళ్ళు....వెళ్లిపి ధైర్యంగా పిలిచేయ్....మన సలహా జ్ఞాపకమున్నదిగదూ...జాగ్రత్త మరి''....విష్‌యూ గుడ్‌లక్''.... ప్రోత్సహించి పంపేడు ఆనంద్‌ని ఖాన్.

అడుగులో అడుగు వేసుకుంటూ, లోపలే కొంచెం వణికిపోతూ, లేని ధైర్యం తెచ్చుకుని ఆనంద్, స్వరాజ్యలక్ష్మి ఇంటి దగ్గరికి వెళ్ళాడు. గుండె దడదడలాడుతుంది ..'శీద్దామా,వద్దా' అను కుంటూ, 'కుక్కఉన్నది జాగ్రత్త' బోర్డుకోసం చూశాడు...'అబ్బే, ఎక్కడా లేదు....సగం బ్రతికేం' అనుకుంటూ గేటుతీసి లోపలి కెళ్ళాడు.


గ్రౌండ్‌లో ప్రక్కగా గోడవారని ఓమూలకి ఒక పాత పల్లకారూ, టైర్లూ వగైరా....మధ్యన పోర్టికో.... పూలకుండీలు..ఇవన్నీ దాటుకుంటూ వరం డాదాకావచ్చి ఓనిమిషం ఆగాడు....వణుకు....దడ ఎదురుగా కాలింగ్ బెల్ స్విచ్....మెల్లగా నొక్కాడో లేదో 'భౌభౌ' మన్న అరుపు వినపడటం, 'ఏయ్ సీజర్....' అని అరుస్తూ ఓ చిన్న కుర్రాడు బయ టకు రావటం ఒక్కసారిగా జరిగిపోయినయ్. .. ఉలిక్కిపడిన ఆనంద్ తమాయించుకున్నాడు...

'ఎవరు కావాలండీ....' అమాయకంగా అడి గాడు కుర్రాడు. ఆనంద్ బుర్ర పని చేయటం మానేసింది.... ఓనిమిషం వరకూ. 'అరే...మన చర్చ లలో అమ్మాయి తమ్ముడులాంటివాడొస్తే ఏం చెయ్యాలో ఆలోచించలేదే...' అని లోపలే అను కున్నాడు... 'మరి...మరి' అంటూ నసిగేడు. 'ఆ' కుర్రాడేగదా...డబాయించేద్దాం, అంతగా అవ సరమొస్తే....' అనుకుని మనస్సుని స్థిమితం చేసుకుని ఏదో అందామనుకునేంతలో మళ్ళీ ఆ కుర్రాడే అడిగేడు.... 'ఎవరు కావాలండీ?' అని.


'మీ అక్కయ్య !' అనేద్దామనుకుని మళ్ళీ భయపడిపోయి....' ఈ యింట్లో కాలేజీలో చదువుతున్న వాళ్లెవరైనా ఉన్నారా అబ్బాయ్?' ఒక్క క్షణంలో తట్టిన ఊహకు తనని తనే అభి నందించుకుంటూ అడిగేడు ఆనంద్.

'మా అక్కయ్యావాళ్ళూ ఉన్నారండీ...కానీ వాళ్ళందరూ సినిమా కెళ్ళిపోయారండీ....నేనూ మామామ్మా ఉన్నాం ఇంట్లో...' పాపం! కుర్రాడికేం తెలుసు అసలు సంగతి! అమాయకంగా జవా బిచ్చేడు.

'సరే అయితే ఓ పని చేస్తావా అబ్బాయ్?....



ఈ వర్తక ప్రముఖుడు
మూలవ్యాధితో
మిక్కిలి బాధపడి
కోపముతో
దుఃఖించుచుండెను.
హెడంజా
ఆయనకు
పూర్తినివారణ
నొసగెను




హెడంజా మూలశంకకు,
నెత్తురు వరుటకు, చర్మపు వగుళ్లకు
వెంటనే దిరమైన నివారణ కలిగించును,
నొప్పి దురదలను పోగొట్టి మలమును
సులభముగా జారునట్లు చేయును.

హెడంజాలో తిమ్మిరెక్కునట్లు చేయగల మందు లేదు లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.

## కొత్త పద్ధతి

ఆఁ.... అన్నట్టు నీ పేరేమిటన్నావ్...?'

"నాపేరాండీ ..నా అస్సలు పేర్శు వీర వెంకట జగన్మోహనరావు మా అమ్మావాళ్ళు నన్ను ముద్దుకి 'గాంధీ' అని పిలుస్తారండి....'

'కొంపదీసి అసలు గాంధీగారి గుణాలే వీడిలో కూడా ఉన్నాయేమిటి' అని మనసులోనే అనుకుని, 'అయితే ఇదిగో గాంధీ మహాత్ముడూ,.... ఓపని చేసిపెడ్తావా....?' అడిగాడు ఆనంద్ కుర్రాడేగదా అనే ధైర్యంతో.

'గాంధీ మహాత్ముడూ!'... అన్నందుకు కొంచెం కోపమొచ్చిందిలావుందా అబ్బాయికి...."మీరలా పిలిస్తే నే నసలేపనీ చెయ్యను ." అన్నాడు బుంగ మూతి పెట్టి

'సరేలే ఇంకసలలా పిలవనుగా అయితేచూడు వీరవెంకట జగన్మోహనరావూ! ఓకాగితం కలం ఇస్తావా?'

వెంటనే ప్రక్కగదిలోంచి తీసుకువచ్చి ఇచ్చాడు.




ఆనంద్ గబగబా రాసేడు కాగితాన్ని గోడకాన్చి—'
"డియర్ ఫ్రెండ్ మీ ఇంగ్లీష్ నాన్‌డిటైల్డ్ టెక్ట్స్‌కోసం మీ ఇంటికి వచ్చాను . కానీ, లేకపోవటంవల్ల ఈ కాగితం మీ తమ్ముడి ద్వారా మీ కందజేస్తున్నాను వేరుగా భావించరని తలుస్తాను . రేపు ఇదే సమయానికి ఆ పుస్తకంకోసం వస్తాను. ..తప్పక ఇస్తారని ఆశిస్తున్నాను... ఇట్లు మీ స్నేహితుడు—ఆనంద్"

'ఇదిగో చూడు గాంధీ .. ఈ చీటిని మీ అక్కయ్య కిచ్చేయ్ ఏం....' మెల్లగా అన్నాడు.

'సరేనండి... ఇంతకీ మీ రెవరూ?' అడిగాడు కుర్రాడు

'అందులో అన్నీ రాసేన్లే తప్పకుండా ఇచ్చేయ్... టాటా. .' అంటూ 'టక్‌టక్' మని నడుచుకుంటూ బయటకొచ్చేశాడు ఆనంద్, ఎవరెస్ట్ ఎక్కిన టెన్సింగ్‌లా సంతోషపడుతూ.

* * *

'ఏంరోయ్ గురూ! పావుగంటదాకా లోపలే ఉన్నావ్! చేతులో చూస్తే పుస్తకంలేదు ..అసలేమయ్యిందేమిటోనే?' ఆత్రుతగా అడిగాడు ఖాన్.

'అవ్వటానికేం ఉందిరా. వహా బాగానే అయ్యింది. చూడు వెళ్ళగానే మనమనుకున్నట్లు కుక్క 'భౌభౌ' మంటం, వెంటనే ఓ 'గాంధీ' అనే పేరుగల కుర్రాడు రావటం, వాణ్ణి నేను మంచి చేసుకుంటం....'

'అదే...అంటే శేషుగ్గా కాకాపట్టేవన్నమాట కాబోయే బావమరదిని ...' ప్రభాకరం నవ్వుతూ అన్నాడు

'ఆఁ ఆఁ .అదే అనుకో . .తీరా ఆ 'గాంధీ'గా రొచ్చి, వాళ్ళక్కయ్యావాళ్ళు సినిమాకెళ్ళిపోయారనీ, తనూ వాళ్ళబామ్మ మాత్రం ఉన్నామనీ....' ఇంకా తను ఉత్తరం ఇవ్వటం....అన్నీ పూసగ్రుచ్చినట్లు వివరించాడు ఆనంద్ మిత్రబృందానికి....

అంతా విన్న తర్వాత అనుమానంగా అన్నాడు సింహం—'ఒరేయ్ కొంపదీసి మీ 'గాంధీ'గాని, 'ముదర బుడుగు మార్కు కుర్రాడు' కాదుకదా! ఎందుకంటే ఆ ప్రేమ చీటీని తిన్నగా తీసికెళ్ళి వాళ్ళ నాన్నకిగాని, అమ్మకిగాని అందజేస్తాడేమో...'

'అయినా అందులో తప్పేమీ రాయలేదుగా.... అయినా అదేం జరుగదులే .కుర్రాడు మహా మంచివాడనుకో....' ఆనందంగా అన్నాడు ఆనంద్.

'ఇంతకీ అసలు అమ్మాయి కన్పడలేదను!...' అన్నాడు శర్మ.

'ఇంక ఆ'టాపిక్' మార్చేయండిరా....రారా శర్మా ! . రేపు ఇంకో మంచి ముహూర్తం పెట్టు.. వర్జ్యం అదీ లేకుండా చూడు సుమా!' అంటూ అక్కడినుంచి మిత్రబృందాన్ని కదిపేడు ఖాన్.

* * *

"హల్లో ఆనంద్.. మీరా !" మర్నాడు సాయంత్రం తనింటికి వచ్చిన ఆనంద్‌ని పలుకరించింది స్వరాజ్యలక్ష్మి.

'నిజమే! స్వరాజ్యలక్ష్మే!!....అరె, వెళ్ళగానే అలా పలుకరిస్తుందని కలలో కూడా అనుకోలేదే!.... అంత చనువుగా మాట్లాడుతుందని ఎనాడూ తలంచలేదే....కొంపదీసి, ఇలా పలకరించటానికి వెనుక ఏమైనా ఉన్నదేమో... ఛఛా. మొన్ననోరోజు కాలేజీలో తన వైపుచూసి చిరునవ్వు నవ్విందిగా! .. అందుకని అలాంటివేమీ ఉండవులే....' అనుకుంటూ కళ్ళప్పగించి చూస్తూ అలాగే నిలబడిపోయాడు ఆనంద్.

'అరె ..అలా నుంచుండిపోయారేమిటండీ.. రండి లోపలికొచ్చి కూర్చోండి .' అతి సహజంగా అంటున్న ఆమె మాటలు విన్న ఆనంద్‌కి స్వర్గసీమలో విహరించినట్లయింది. అడుగులో అడుగు వేసుకుంటూ, వరండాకి ఆనుకునిఉన్న గది దగ్గర కెళ్ళి ఒక్కసారి విస్తుపోయాడు ఆనంద్!.... 'అమ్మబాబోయ్.. .!! అనుకున్నట్లు ఇదేదో నిజంగా గూడుపురాణీయేగామోను....'—గదిలో కూర్చున్న ప్రియంవద, సరోజిని, సూర్యకాంతం, ఇందిర, పద్మ, లలితలను చూచేసరికి మతిపోయినట్లయింది ఆనంద్‌కి!

మాట్లాడకుండా కూర్చుని ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్న వాళ్ళనిచూసి ఒక్కసారి వెనక్కి పరిగెత్తి పారిపోదామనుకున్నాడు ఆనంద్.

'ఫర్వాలేదు రండి....ఇలా కూర్చోండి....' సోఫా చూపెడుతూ ఆహ్వానించింది స్వరాజ్యలక్ష్మి ఆనంద్‌ని.

కాళ్ళు గడగడా వణుకుతుంటే, గుండె దడదడా కొట్టుకుంటుంటే ఆనంద్ అనుమానంగా మిగిలిన అమ్మాయిలవైపు చూస్తూ అప్రయత్నంగా కూర్చుండిపోయాడు.

'మాకు పరిచయం చెయ్యవేమిటే మీ ఫ్రెండ్‌ని....' స్వరాజ్యలక్ష్మిని అడిగింది ప్రియంవద.

'ఆ ! అయామ్ సారీ.... చూడండి ఈయన మా క్లాస్‌మేట్.. .పేరు ఆనంద్....అన్నట్టు మీరీవారం పత్రికలో 'ముగ్గురమ్మాయిలు' అనే కథ చదివారనుకుంటాను .చూడండి ..ఆ కథ వ్రాసినాయన ఈయనే .' పరిచయం చేసింది స్వరాజ్యలక్ష్మి.

'నమస్తే....' అంటూ కొంచెం కదలబోయిన ఆనంద్‌నిచూసి అమ్మాయిలందరూ కిలకిలమన్నారు.

ఆనంద్ విస్తుబోయాడు... 'ఇదేమిటి! ఇంతవరకూ తనెప్పుడూ 'కథ' అంటూ వ్రాసి ఎరుగడే! మరి తనను గురించి ఇలా కోసేస్తుందేమిటి? ఏమో తనమీదున్న ఇష్టం చొప్పున, తనని మిగతా అమ్మాయిలముందు షైన్ చేద్దామనిగామోను అలా అంటుంది....మరి ..తనసలా కథని చదవనే లేదే....తన పేరుగల వాళ్ళింకొకళ్ళెవరైనా వ్రాశారేమో....కొంపదీసి తననేడిపించటానికి వీళ్ళు ఎత్తువెయ్యటం లేదుగదా...' అనుకుంటూ సతమతమైపోతున్న ఆనంద్‌తో, అంతవరకూ ఏమీ తెలియనట్లు నిశ్శబ్దంగా గోల చేస్తున్న అమ్మాయిలు ఒక్కొక్కరూ మొదలుపెట్టారు.

ప్రియంవద 'మిస్టర్ ఆనంద్! మీ కథ చాలా చాలా బావుంది ..ఇంకా అటువంటి కథలు వ్రాస్తారని ఆశిస్తున్నాను' అని చిన్నగా నవ్వుతూ కూర్చుంది.

వెంటనే ఇందిరలేచి—'నాకు తెలుసు అసలీయన్ని చూడగానే అనుకున్నాను. పత్రికకి కథలు రాసే ఆయనని ...మిమ్మల్ని కలుసుకొనగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది!' అటూ ఇటూ బుర్ర తిప్పుతూ అన్నది.

'మీ వంటి యువరచయితని ప్రోత్సహించి, ఇంకా ముందుకు తీసుకురావాలని ప్రార్థిస్తూ...





నారసింహ లేహ్యం
బంగారుతో చేరినది మేహము, నిక్కాక, నిస్సత్తువ వగైరా హరించి బలము శక్తవృద్ధికల్గించును. 20 దబ్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0
పి సి వి అండ్ కంపెనీ ఆయుర్వేద భవనం. పెరిదేపి (P.O) నెల్లూరుజిల్లా.

మిరు చదవతగ్గవి
జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖాభివృద్ధికి అనేక గొప్ప రహస్యాలు గల పుస్తకం వెల రూ. 3-50.
యువతి: యువతులను గురించి మీ రెప్పుడు కనివిని ఎరుగని అనేకకుతూహల విషయాలమయం. వెల రూ. 3-50
సంతానం: దాంపత్య సుఖా లనుభవించు మూకూడ, గర్భనిరోధానికి 60 నవీన మార్గాలు. వెల రూ. 3-50.
దేశసేవ ప్రచురణలు
ఏలూరు, ఆంధ్రరాష్ట్రం అసలు ఖరీదుకే వి.పి. ద్వారా మీయింటికి పంపబడును.

కాశ్మీర్ శాల్వ రు. 6/-లకే

ఆకర్షణీయమైన పెద్దసైజు కాశ్మీర శాల్వ మీరు కోరిక రకం, రంగులో రు.6 కే పొందండి. పోస్టేజి రు. 1.50 అదనం. ఒకరా! 2 శాల్వలు రు. 12. పోస్టేజి ఉచితం.
4 శాల్వలు రు. 20. పోస్టేజి ఉచితం.
HIND SHAWL HOUSE
(APW) Urdu Bazar, Delhi-6.

Tel: SOUND Phone No 120.
స్త్రీలపాలిటి కామధేనువు
"డిస్మిక్యూర్"
(రిజిస్టర్డు)
(ఋతుశూలహరి)
వేలకొలది స్త్రీలు "డిస్మిక్యూర్" వాడి గంటునొప్పి బాధనుండి నివారింపబడిరి. గంటునొప్పి బాధను గ్యారంటీగా పోగొట్టును. వెల రు. 4-0-0
డాక్టర్ సి.మల్లిక్స్ ఫార్మసీ
విశాఖపట్నం
డిస్ట్రిబ్యూటర్సు:
వైజాగ్ రేడియో కో., విశాఖపట్నం-1.

ఇదిగో ఈరోజే పత్రికవారికి లెటరు వ్రాసివడేస్తా.... ఆనంద్ మీ సాహిత్యసేవకు మా వందనములు' అన్నది లలిత.

'ఇదే విధంగా సాహిత్యసేవ చేస్తూ. . ఆంధ్ర పాఠకలోకానికి అమూల్యమైన రచనలందజేస్తూ, ఆంధ్రుల అభిమాన రచయితగా రూపొందాలని కోరుతున్నానండీ మిస్టర్ ఆనంద్'

'ముగ్గురమ్మాయిలు అనే కథ చదివాక వ్రాసిన వారు నా అభిమాన రచయిత అయిపోయారంటే నమ్మండి.. .అంటే మీ రన్నమాట మిస్టర్ ఆనంద్.'

'ప్రస్తుతకాలపు కాలేజీ విద్యార్థుల, విద్యార్థినుల మనోప్రవృత్తులనూ, ఆశయాలనూ ఆహ్లాదకరంగా, యథారీతిని సృష్టించిన మీకు మా శుభాకాంక్షలు....'

వరుసగా మిగిలిన ముగ్గురూ గడగడలాడేరు.... నోట మాటరాలేదు ఆనంద్‌కి. అమ్మాయిలందరూ 'హిహ్హిహ్హి...' అంటూ నవ్వుతున్నారు....

న్యాయంగా నిజమైన రచయితగానైతే ఉబ్బి తబ్బిబ్బయిపోవాలి.... అమ్మాయిల పొగడ్తలవందుకో లేక! కానీ, ఆనంద్ ఆయాసంతో ఉక్కిరిబిక్కిరై పోయాడు....కళ్ళమ్మట రావల్సిన నీళ్ళు ముక్కు దాకావచ్చి ఆగిపోయినయ్ — అతి బలవంతంగా! స్వరాజ్యలక్ష్మి పెద్ద అరిందాలాగ నవ్వుతోంది. ఓ జడ ముందుకేసుకుని...అమ్మాయిలందరూ తనవైపే చూస్తూ, ఎవరిష్టమొచ్చినట్లు వాళ్ళు గుస గుస లాడుతూ నవ్వుకుంటున్నారు....

"ఇప్పుడు తనేం చెయ్యాలి? అసలా కథ వ్రాసింది నేను కాదు మొర్రో అంటే నమ్ముతారా? పోనీ విననైనా వింటారా?....చచ్చినా వినరు.....పైగా వీళ్ళందరూ ఇక్కడెలా సమావేశమయ్యారు చెప్మా?....అసలు ఆ ఖాన్‌గాణ్ణి అనాలి!....అమ్మాయిలింటికి వెళ్ళటాన్కి వాడికి దమ్ముల్లేవుటగాని, నన్ను ఉసిగొల్పి పంపించాడు.... ప్చ్, ఏం చెయ్యాలిప్పుడూ? బయటి కెలాపోవటంరా దేముడా ...తండ్రీ....ఇంకెప్పుడూ, ఇలా అమ్మాయిలింటికి వెళ్ళను భగవంతుడా! ఈసారి కెలాగో రక్షించి బయటపడేయ్...." లోపలే వెయ్యి దేముళ్ళకి మొక్కుకున్నాడు.

వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడుకుంటం కొంచెం తగ్గించిన తర్వాత ప్రియంవద మొదలుపెట్టింది— 'ఓ! .ఇంతకీ ఆ కథ రాసిన ఈ ఆనంద్‌గారి అసలు పేరు 'పరమానంద'మన్నమాట. అదేమిటండీ పరమానందంగారూ....మీ పేరు బొత్తిగా మార్చేసుకున్నారు.....మరి '

ఇక వూరుకుంటే లాభంలేదనుకున్నాడు. ఎలాగో ధైర్యం తెచ్చుకుని, 'ఏమండీ....ఇంతవరకూ నేనెప్పుడూ....అసలు....కథలంటూ వ్రాసిన పాపాన్న పోలేదే....ఆ 'పరమానందం' ఎవరో పరమాత్ముని కెరుక! ఇంతకీ నేనిక్కడికి వచ్చింది....' నూతిలోంచి వస్తున్నట్టుంది ఆనంద్ కంఠం.

'అవునవును....మాటల సందట్లో మరచిపోయా అసలు సంగతి...మీరొచ్చింది ఇంగ్లీష్ నాన్‌డీటెయిల్డ్ టెక్స్ట్ కోసంగదూ....' ఏం తెలియనట్లన్నది స్వరాజ్యలక్ష్మి.

'ఆఁఆఁ....అవునండీ.....' అన్నాడు 'బ్రతికించిందిరా బాబూ, ఆ టాపిక్ మార్చి' అనుకుంటూ.

'అయితే మిస్టర్ ఆనంద్...మీరిప్పుడు మూడో సంవత్సరం కదూ ?....'ప్రశ్నించింది లలిత.

'నేనేనంటారేమిటి .... స్వరాజ్యలక్ష్మి, సరోజినీ కూడా థర్డియరే గదండీ....' ధైర్యంగా అన్నాడు.

వెంటనే అందుకున్నది ఇందిర,— 'అయితే ఆనందుగారూ...మీ కిప్పుడీ ఇంగ్లీషు నాండీటెయిల్డ్ టెక్స్ట్ ఎందుకో కొంచెం చెప్తారూ....?' వెటకారం ఉట్టిపడిందా మాటల్లో.

'ఏం అలా అంటున్నారు? మామూలుగా చదువుకునేందుకూ....' కంగారుగా అన్నాడు ఆనంద్.

'అయితే మీరు లేంగ్వేజెస్ పరీక్షలో ఓసారి దండయాత్ర చేసేరన్నమాట .... ఊఁ? ఏమంటారు?' అడిగింది ప్రియంవద.

అప్పటికిగాని గుర్తుకి రాలేదు ఆనంద్‌కి, తనకూ 'లేంగ్వేజెస్' పరీక్షకూ సంబంధం వదిలిపోయిందని.

'అలే అలాగంటావేమిటే? మా కాలేజి మొత్తం మీద వచ్చిన రెండు క్లాసుల్లోనూ, ఈయనదొకటే...'నిజమే చెప్పింది స్వరాజ్యలక్ష్మి. కానీ, ఆ నిజమే ఇప్పుడు తన పరువుతీసేసింది.


'మరయితే టెక్స్ట్ ఎందుకంటావమ్మా?' స్వరాజ్యలక్ష్మి నుద్దేశించి, వెటకారంగా ఆనంద్‌వైపు చూస్తూ అన్నది సరోజిని.

'చచ్చినంత పనైందిరా భగవంతుడా! వెధవ ఖాన్‌గాడు...ఇంగ్లీష్ నాండీటెయిల్డ్ పుస్తకమిమ్మని అడగమనేసరికి పుసుక్కున అదిమ్మనమన్నాను.... ఇప్పుడెలా...ఇది మరీ ఇరకాటంలో పడిందే....' వెలవెలబోయింది ఆనంద్ ముఖం. కత్తివాటుకి నెత్తురుచుక్కలేదు....

ఏదో సర్దిచెప్పుదామనుకుని నోరు తెరిచేంతలో స్వరాజ్యలక్ష్మి అందుకుని, 'ఏమండోయ్ ఆనందంగారూ! ఇక మీరేం చెప్పినా చచ్చినా నమ్మం....మీ అభిప్రాయాలూ, "ప్లానులూ"..వెర్రిమొర్రి "ఐడియాలు"....మాకు బాగా తెలుసునుమండీ...ఇక ముందెప్పుడూ ఇలాంటి వెర్రివెర్రి వేషాలేసి, అమ్మాయిల వెనుక పడి, అమ్మాయిల పిచ్చిలో పడి చదువు పాడుచేసుకోకండి! ఎలాగో అమ్మాయిల ఇంటికి వెళ్ళేదాకానే మీ "ప్లాన్లు" పని చేస్తవి సుమండీ... ఆపైన పరిస్థితిని చక్కబెట్టడాన్కి మేము "ప్లాన్లు" వేస్తామన్నమాట మాత్రం మీ బుర్రకు తట్టలేదందుకు చాలా విచారిస్తున్నాం...,ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు....స్నేహితురాలిగానే మీకు సలహా యిస్తున్నాను....'గబగబా దులిపేస్తూ అనేసరికి అమ్మాయిలందరూ గొల్లుమని నవ్వేరు, చప్పట్లు కొడుతూ....

కవులు వర్ణిస్తారు—అమ్మాయిలు నవ్వుతుంటే ఆకాశంలో విహరిస్తున్నట్లుంటుందనీ....అమృతపానం చేస్తున్నట్లుంటుందనీ...కానీ ప్రస్తుతం తనకి?....నవ్వుతూన్న వాళ్ళని చూస్తుంటే వంటి మీద పాములూ, తేళ్ళూ, జెర్రులూ మొదలైన సమస్త విషప్రాణులూ ప్రాకుతున్నట్లుంది.

# కొత్త పద్ధతి




'మొద్దునిద్రపోయే మా వారిని లేపేందుకు అలారం గడియారం ఉందా? మరి నా నిద్ర పాడవకుండానూ ఉండాలి!'

—చిత్రకారుడు: ఎగ్గోని శ్యామసుందర్ (గుత్తి)

'పోన్లేవే...న్యాయంగా ఇంటికి వచ్చిన వారిని ఇలా హింసించటం ప్చ్! చాలా పాపం....ఏదో తెలియక వచ్చేర్లే ఆనంద్‌గారు, ఓగ్గానుడు నుండి విళ్ళిచ్చి బయటకు....జాగ్రత్తగా దిబెట్టేరా....!' పంకర్లుపోతూ అన్నది ప్రియంవద.

కొరికిమింగేద్దామన్నంత కోపమొచ్చింది ఆనంద్‌కి ప్రియంవదమీద. కానీ....తనేం చెయ్యగలడు?.... వాళ్ళు చూస్తే అరడజను మందికిపైగా ఉన్నారాయె! తనూ....? ఒక్కడే ఒక్కడు!

'రండి .... ఆనంద్‌గారూ! మళ్ళీ మా తమ్ముడు కుక్క వొదిలాడంటే అనవసరంగా నానా రభస జరుగుతుంది....నేదిబెట్టగా....,గేటుదాకా...' అంటూంది స్వరాజ్యలక్ష్మి.

ప్రస్తుతం తనెన్నటిలా లేడు ఆనంద్. కానీ చచ్చినట్లు లేవాల్సిందేగా...లేవన్నవంటా లేచాడు మెల్లగా....

అందరూ గొల్లున కొట్టు కొట్టుకుంటున్నట్టు నవ్వుకుంటున్నారు...

వరండాలోకి వచ్చాడు....'గొప్పగా వెళ్ళేసి గురువుల్ల....ఏదీ...చెయ్యిలా పడేయ్' చేసిన కొత్త

(61-వ పేజీ చూడండి)

వచికి "షేక్‌హేండ్" పుచ్చుకుంటామనిలాగుంది, ప్రియంవద అంటుంది లోపల గదిలో....

వెర్రిగా చూస్తూ బయటకు వచ్చేశాడు ఆనంద్.

*　　*　　*

'బ్రతుకుజీవుడా!' అంటూ బయటకొచ్చి ఆనంద్‌ని చూసిన ఖాన్. "ఏంరా ఆనందం! అలా ఉస్సూరంటూ నీరసించిపోయి వస్తున్నావేమిరా నాయనా?.... ఇంతకీ అసలు పూకొట్టిందా లేక ఛీ కొట్టిందా? అసలు సంగతేమిటో చెప్పరా నాయనా..." అన్నాడు ఊపిరి పీల్చుకోకుండా.

వాడ్ని చూసేసరికే వళ్ళు మండిపోయిన ఆనంద్‌కి వాడి మాటలు వినేసరికి ఉక్రోషం వచ్చేసింది.

'దా నాయనా....చెప్పు....మరేం పర్వాలేదు.... మేమున్నాంగా వింటాన్కి....దా' వెటకారంగా, హాస్యంగా అన్నాడు ప్రభాకరం.

'..........'

'ఏమిట్రోయ్ మాట్లాడ్డంలేదు....కొంపదీసి చీవు రుకట్టతోగాని ఛీ కొట్టలేదుగదా ....' సింహం అన్నాడు ఇంకొంచెం ఉడికిస్తూ.

ఆనంద్ ప్రారంభించేడు- 'అనండిరా అనండి.... ఇప్పటిదాకా వాళ్ళన్నారు, ఇక మీరు....'

'ఇంతకీ ఏమయ్యిందిరా...' సానుభూతి చూపుతున్నట్లడిగాడు శర్మ.

'అవ్వాలసిందంతా అయ్యిందిరా.....అర డజను మందమ్మాయిలూ కలసి ఇష్టమొచ్చినట్లు వాగేశారు....ఛాఛా....చచ్చినా, ఇంకెప్పుడూ...ఇంకెప్పుడూ అలా అమ్మాయిలింటి కెడితే ఒట్టు...అస లమ్మాయిలవైపు చూస్తే ఒట్టు...' లెంపలేసుకుంటూ విచారంగా అన్నాడు ఆనంద్.

'ఏమయ్యిందిరా....ఓరి, అరడజను మందమ్మాయిలు ఏంచేశారేవిటి?'

పోలీసుస్టేషన్‌లో సబ్ ఇనస్పెక్టరు హెడ్ కానిస్టేబులుతో-

"ఏమోయ్! హెడ్డూ! ఈ వారం మరీ ఇంత అన్యాయంగా ఉందేమోయ్! ఒక దొంగతనం లేదు. ఒక దొమ్మీ లేదు. ఒక తాగుడు కేసు లేదు. ఒక హత్యా లేదు. ఇల్లా ఉంటే మన మెందుకోయి ఇక్కడ ?"

హెడ్ కానిస్టేబులు ఆలోచించి నెమ్మదిగా ఇలా అన్నాడు:

"మరీ అంత అధైర్య పడకండి సార్! నాకింకా మానవత్వంమీద నమ్మకముంది."

బి. హరగోపాలరావ్ (మెస్రా-రాంచీ)

# కొత్త పద్ధతి

(31-వ పేజీ తరువాయి)

'ఏంచేశారంటావేమిటి, నిలువునా ఖూనీ చేశారు....' అంటూ జరిగిందంతా మళ్ళీ పూస గ్రుచ్చినట్లు చెప్పేడు.

'ఓస్ ఇంతేనా...నువ్వేం భయపడకురా....ఈ ఒక్కరోజు వాళ్ళందరూ నిన్నేడిపించేరు, మనం చూడు ఎంతమందో...ఈ సంవత్సరమంతా వాళ్ళని ఏడిపించి పాకం పట్టేదాం....అయితే ఆ ప్రియంవద కూడా మాటలన్నదా....కొంగలాగాను! చెప్తాగా వీళ్ళ పని. ... ఇంక ఇదంతా మరచిపోరా....ఎవరికీ చెప్పంలే అమ్మాయిలు నిన్ను ఛీ కొట్టినట్లు....నీకంతగా ఆ స్వరాజ్య లక్ష్మినే పెళ్ళాడాలనుంటే నేనున్నానుగా.....మీ నాన్నకు రికమెండ్ చేయటానికి...వూరుకో ....' అంటూ ఓదార్చేడు ఖాన్.

*　　*　　*

'ఏంరా ఆనంద్....చూడు ఆ అమ్మాయెంత బావుందో....' అన్నా డొకరోజు ఖాన్ పార్కు దగ్గర నిలబడి, ఆదారమ్మట పోతున్న ఓ అందమైన అమ్మాయిని చూపెడుతూ.

'చచ్చినా చూడను....అమ్మాయిలవైపు చూడటం మానివేసి రెండు నెలలైందిగా' అన్నాడు ఆనంద్ బుర్రప్రక్కకు తిప్పుకుని.

*　　*　　*

'ఒరేయ్ ఆనంద్....అలా పెళ్ళి చూపులకొచ్చి, పిల్లని చూడనంటావేమిట్రా... వాళ్ళేమనుకొంటారు?' అంటున్నారు రామారావుగారు కొడుకు చెవిలో.

'చూడండి నాన్నగారూ! ఇలా అమ్మాయిలవైపు చూస్తూవుంటే ఈ ఎమ్మెస్సీలో ఫస్ట్‌క్లాసే రాకపోను....' అన్నాడు, రిసెర్చిలో చేరటాన్కిముందు, పెళ్ళి చేసుకుందామని పెళ్ళిచూపులు కొచ్చిన ఆనంద్.

'ఏడిసినట్లేవుంది నీ తెలివి....చూడు నీకు నచ్చిందో లేదో చెప్పు....!

మూడేళ్ళ తర్వాత తండ్రి పట్టుదలమీద అమ్మాయినిచూసే వుద్దేశంతో బుర్ర పైకెత్తాడు. ఆనంద్. ఒక్కసారి గుడ్లప్పగించేశాడు! ఏఅమ్మాయైతే తనకో గుణపాఠంచెప్పి, తన బుర్రచేష్టల్లో మార్పు తెచ్చిందో, ఏ అమ్మాయింటికైతే సుమారు మూడేళ్ళక్రితం రాజమండ్రిలో ఖాన్‌గాడి ప్రోత్సాహంపై మొట్టమొదటిసారిగా వెళ్ళి వాడి భాష ప్రకారం 'ఛీ'కొట్టబడ్డాడో....అదే ..... అదే అమ్మాయి విశాఖపట్నంలో ఈనాడు తనెదురుగా చిరునవ్వుతో ఓ జడ ముందుకేసుకుని కూర్చునే సరికి....ఆనంద్‌కి...ముచ్చెమటలు పోశాయ్...ఓరోజు ఖాన్ అన్నమాటలు—'నీకంతగా ఆ అమ్మాయే కావలిస్తే నేనున్నానుగా, మీ నాన్నకి రికమండ్ చేయటాన్కి' జ్ఞాపకానికొచ్చాయ్ ఆనంద్‌కి.

లోపల గదిలోనుంచి రేడియోలో పాట సన్నగా వినబడుతుంది. కళ్ళు అటూ యిటూ త్రిప్పుతూ చిరునవ్వుతో బుర్రక్రిందికి దింపిన స్వరాజ్యలక్ష్మిని ఆనందంగా చూచాడు....ఆనంద్, మనస్సులో ఖాన్‌ని అభినందించుకుంటూ. ★


**అబలసుధ**

స్త్రీలనమస్తవ్యాధులకువజ్రాయుధం. ప్రదరం, బుతుశూలనముస్తుబుతుదోషాలు, అత్యుష్ణంతలనొప్పి, గుండెదడదడుంనొప్పి పైత్యములు, మొ॥ పోగొట్టి బలమిచ్చును. సీసా రూ 3.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2



**సినిమానటులు**

మీరు సినీకారులుగా చేరి, గొలకు మంచి ఆదాయం పొందదలెనన్నచో నేటే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(NR).


## వివాహయోగం!



రావుబహద్దూరుగారు విసుగెత్తి, పిల్లకి వరుణ్ణి వెదికేభారం 'వెంగళప్ప'పై వేశారు. ఒకనాడు

...వెంగళప్ప: అయ్యా, అమ్మాయిగారి జాతకం ఏమన్నా ఉందా?

బహద్దూరు: ఆయన చూడాలన్నాడా?

వెంగళప్ప: అబ్బే, అందుక్కాదు—అసలు అమ్మాయిగారి జాతకంలో వివాహయోగం ఉందోలేదో తేల్చుకు మరీ ప్రయత్నిద్దామని......


వెండితెరపై
వెలుగునీడలు
చూడండి!